తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం | పేజీలు : 08
29 జనవరి 2025




## మాజీలు.. ఫ్లెక్సీల్లో
# అస్సలు తగ్గేదెలే

### మున్సిపాలిటీ ఎదుట ఫ్లెక్సీ బ్యానర్లు

- బాధ్యతారాహిత్యంపై ప్రజల ఆగ్రహం
- అధికారం ముగిసిన తొలగించని ఫ్లెక్సీ బ్యానర్లు
- అధికారులకు కనిపించట్లేదా?

**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 28 (జనంసాక్షి):**
పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిలిచిపోయిన పోస్టర్లు, ఫ్లెక్సీ బ్యానర్లు వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసినా, ఫ్లెక్సీ బ్యానర్లు ఇంకా తొలగించకపోవడం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజ లు తీవ్రంగా విమర్శిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత రాష్ట్రం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వ కార్యాలయాల ఎదుటే ఇలా ప్లాస్టిక్ బ్యానర్లు ఉండటం ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్లో అనుమానాలు కలిగిస్తోంది. ఇప్పటికే ఈ సమస్యపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై కఠినంగా వ్యవహరిస్తామనే ప్రభుత్వ ప్రతిజ్ఞ కార్యాలయాల వద్దే నెరవేర్చలేకపోతే, ఇది పూర్తిగా ప్రజలను మోసగించినట్లే," అని కొందరు స్థానికులు అభిప్రాయపడ్డారు.మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి అభియానం క్రింద క్రమబద్ధంగా పనులు చేయడం, సామాజిక బాధ్యతను గౌరవించడం అవసరమని స్థానికులు స్పష్టంచేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించి, ఫ్లెక్సీ బ్యానర్లను తొలగించాల్సిందిగా ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ఆధ్యాత్మిక ఆశ్రమానికి
# అద్దె బోర్డు తొలగింపు

### "జనంసాక్షి" వరుస కథనాలకు స్పందన..!

- శ్రీ మళయాళ స్వామి ఆశ్రమ అవకతవకలపై మరింత లోతైన అధ్యయనం
- శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తుల క్రయవిక్రయాలపై నజర్
- ఆస్తి బదులాయింపులపై మున్సిపాలిటీలో లిఖితపూర్వక ఫిర్యాదు
- షాద్ నగర్ మలయాళ స్వామి ఆశ్రమ లీలలు-3






**షాద్ నగర్ జనవరి 28 (జనంసాక్షి):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ శ్రీ మలయాళ స్వామి ఆధ్యాత్మిక ఆశ్రమ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది ఆశ్రమ లీలలపై రెండు వరుస కథనాలు ప్రచురించిన జనంసాక్షి సంచలన దినపత్రిక కథనాలకు శ్రీ మల్లన్న స్వామి ఆశ్రమ నిర్వాహకులు దిగివస్తున్నారు ఆధ్యాత్మిక ఆశ్రమాన్ని లక్ష్యానికి దూరంగా స్వలాభాల కోసం వెంపర్లాడుతున్నారన్న లీలలపై జనంసాక్షి కథనాలను ప్రచురించింది. ఈ నేపథ్యంలో శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ వ్యవహారంలో అద్దెకు ఆధ్యాత్మిక ఆశ్రమం అనే శీర్షికతో వార్తను ప్రచురించగా తాజాగా ఈ కథనాలపై స్పందన లభించింది. ఆశ్రమానికి పెట్టిన "టూలెట్ బోర్డు" ను ఎట్టకేల్లకు తొలగించారు. ఇప్పటికే స్థానిక ఆధ్యాత్మిక ధార్మిక సంస్థలు కొన్ని ఈ విషయంపై తరజన పర్జనలు జరుపుతున్నారు. ఎంతోమంది గ్రామ పెద్దలు మేధావులు శ్రీ మలాల స్వామి ఆశ్రమ తతంగం వెనుక ఏం జరుగుతుంది అని

లోపలి పేజిలో

## బండి.. నీ తొండి మాటలు మానుకో

- ఉక్కు మహిళగా పేరు గాంచిన ఇందిరాగాంధీపై ద్వేషం ఎందుకు
- గద్దర్ సబ్బండా వర్గాల గొంతుక
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్



లోపలి పేజిలో

## ఎరుపుమయమైన చేవెళ్ల గడ్డ

- ఎర్రజెండా పేరు చెబితే భూస్వాముల గుండెల్లో దడ పుడుతుంది
- పేదలు మాత్రం గుండెకు హత్తుకుంటారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



## కల్వకుర్తి నియోజకవర్గం
# అభివృద్ధే నా లక్ష్యం

- నాపై విమర్శలు చేసే వారికి నేను చేస్తున్న అభివృద్ధి పనులే సమాధానం
- ఈ ప్రాంత అభివృద్ధికి ప్రతిపక్ష నేతలు కలిసి రావాలి
- బీటీ రోడ్ల నిర్మాణానికి 15కోట్ల 59 లక్షల 40 వేల నిధులు మంజూరు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోపలి పేజిలో

# తల్లి, పిల్లల ఆరోగ్యంలో నర్సుల కోసం సర్టిఫికేట్ కోర్సు

- అంకురా హాస్పిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ డాక్టర్ కృష్ణ ప్రసాదరావు వున్నం



**ఖైరతాబాద్, జనవరి 28 (జనం సాక్షి) :** అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, ఇండియన్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్-హైదరాబాద్ (ఐఐ పిహెచ్-హెచ్)తో కలిసి 'క్వాలిటీ కేర్‌లో ఎక్సలెన్స్, మదర్‌లో నర్సుల కోసం సర్టిఫికేట్ కోర్సు' అనే ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు అంకురా హాస్పిటల్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాదరావు వున్నం తెలిపారు. ఆయన మాట్లాడుతూ చైల్డ్ హెల్త్, నర్సింగ్ నిపుణుల కోసం రూపొందించబడిందన్నారు. రోగి భద్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ, కారుణ్య సంరక్షణ వంటి ఆరోగ్య సంరక్షణ యొక్క క్లిష్టమైన అంశాలపై దృష్టి సారించడం ద్వారా నర్సింగ్ సామర్థ్యాలను మెరు గుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఇది అకాల జననాలు, అధిక-ప్రమాద గర్భాలు, అత్యవ సర సంరక్షణ, క్రిటికల్ కేర్ అవసరాలు వంటి ప్రత్యేక ఆరోగ్య దృశ్యాలను పరిష్కరించడానికి, తల్లులు, పిల్లలకు ప్రత్యేకమైన, ఉన్నతమైన సంరక్షణను అందించడా నికి అధునాతన నైపుణ్యా లతో నర్సులను సన్నద్ధం చేయడానికి రూపొం దించ బడిందన్నారు. భాగస్వామ్య అభ్యాసం, విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఈ చొరవ అంకురా నుండి నర్సింగ్ నిపుణులకు అలాగే విస్తృత ఆరోగ్య సంరక్షణ కమ్యూనిటీకి అందుబా టులో ఉంటుందన్నారు. అంకురా హాస్పిటల్‌లోని సీనియర్ పీడియాట్రిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ ఆర్ఎస్ వి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం గురించి తాను చాలా సంతోషిస్తున్నానని, ఇది అలాంటి వాటిలో ఒకటి, తల్లులు, పిల్లలు పొందే ఆరోగ్య సంరక్షణ నాణ్యతలో బలంగా ప్రతిబింబిస్తుందని అన్నారు. ఐఐపిహెచ్-హైదరాబాద్‌లోని పబ్లిక్ హెల్త్ ప్రాక్టీస్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రొఫెసర్, డీన్ డాక్టర్ రాజన్ శుక్లా మాట్లాడుతూ తల్లులు, పిల్లల కు సానుభూతి, నిపుణులైన ఆరోగ్య సంరక్షణ అవసరం అన్నారు. సంరక్షణ నాణ్యతను అభివృద్ధి చేయడంలో, వారి జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకురావడంలో అంకురాతో సహక రించడం తమకు ఎంతో గౌరవంగా ఉందన్నారు.

# గౌడ్ సంఘ నాయకులు అన్ని రంగాల్లో ముందుండాలి



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్**

**తుర్కయంజాల్ జనవరి 28 (జనంసాక్షి) :** గౌడ్ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంజాపూర్ గ్రామ గౌడ్ సంఘ నూతన కమిటీని ధన్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులు లోడె పాపయ్యగౌడ్, ఉపాధ్యక్షులు జి.భిక్షపతిగౌడ్, కార్యదర్శి బత్తుల శంకరయ్యగౌడ్, కమిటీ సభ్యులుగా పల్సం అరుణ, బూడిద నర్సమ్మ ఎన్నియ్యారు. ఈ సందర్భంగా ధన్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ్ సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్సం బుచ్చయ్యగౌడ్, సంతోష్‌గౌడ్, మురళీగౌడ్, అంజనేయులు గౌడ్, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్

**ఖైరతాబాద్, జనవరి 28 (జనం సాక్షి) :** రిటైల్ ఆధారిత నాన్-డిపాజిట్ టేకింగ్ ఎన్‌బీఎఫ్‌సీ సంస్థ వెరిటాస్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీ వో)కి సంబంధించి సెబీకి ముసాయిదా ప్రాస్పెక్ట స్‌ను సమర్పించిందని ఆ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దీని ప్రకారం రూ.2,800 కోట్ల పబ్లిక్ ఆఫర్‌లో భాగంగా రూ.600 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో సెల్లింగ్ షేర్‌హోల్డర్లు రూ.2,200 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నట్లు తెలిపారు. ఒక్కో ఈక్విటీ షేరు ముఖ విలువ రూ.10గా ఉంటుం దన్నారు. అర్హత కలిగిన ఉద్యోగులకు పబ్లిక్ ఇష్యూలో కొంత భాగం కేటాయించ బడుతుం దన్నారు. ఆఫర్ ద్వారా సమీకరించిన నిధులను భవిష్యత్ వ్యాపార అవసరాలకి సంబంధించి మూలధన బేస్‌ను పటిష్టం చేసుకునేందుకు విని యోగించుకోవాలని కంపెనీ భావిస్తోందన్నారు. బీఆర్ఎల్ఎంలతో సంప్రదింపుల మేరకు రూ.120 కోట్ల వరకు విలువ చేసే షేర్ల ప్రీ-ఐపీవో ప్లేస్‌మెం టును కూడా కంపెనీ చేపట్టవచ్చని తెలిపారు. ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్ ఎక్స్%-%మారిషస్ రూ.550 కోట్ల వరకు, కేదారా క్యాపిటల్ ఫండ్-2 ఎల్ఎల్పీ రూ.550 కోట్ల వరకు, బ్రిటీష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ పీఎల్ సీ రూ.500 కోట్ల వరకు, లోక్ క్యాపిటల్ గ్రోత్ ఫండ్ రూ.425 కోట్ల వరకు, గ్రోత్ క్యాటలిస్ట్ పార్ట్‌నర్స్ రూ.75 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధా నంలో విక్రయించనున్నాయని తెలిపారు. వ్యక్తిగత సెల్లింగ్ షేర్‌హోల్డర్ల విభాగంలో విద్యా అరుల్మణి రూ.36 కోట్ల వరకు, పి.సురేంద్ర పాయ్ రూ.21 కోట్ల వరకు, సవితా ఎస్.పాయ్ రూ.21 కోట్ల వరకు, శీలా పాయ్ రూ.14 కోట్ల వరకు, మనీషా శరద్ గాంధీ రూ.8 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నట్లు తెలిపారు.

2015లో ఏర్పా టైన వెరిటాస్ ఫైనాన్స్ సంస్థ, నాన్-డిపాజిట్ టేకింగ్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. రిజర్వ్ బ్యాంక్ దీన్ని 'ఎన్‌బీఎఫ్‌సీ-మిడిల్ లేయర్'గా గుర్తించిందన్నారు. ఇది ప్రధానంగా స్వయం ఉపాధి పొందుతున్న వారితో పాటు లఘు, చిన్న, మధ్య స్థాయి సంస్థ లు (ఎంఎస్ఎంఈలు) మొదలైన వర్గాలకు చిన్న స్థాయిలో వ్యాపార రుణాలు అందిస్తోంద న్నారు. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్, జెఫ్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.

# మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ



**కోట్ పల్లి,జనవరి 28( జనం సాక్షి):** మహిళలు స్వయంగా ఉపాధి అవకాశాలను సాధించాలనే ఉద్దేశంతో నే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగిందని మహిళా సంఘం ఏపీఎం శివయ్య తెలిపారు. మంగళవారం నాడు కోట్ పల్లి మండలం బుగ్గపూర్ రైతు వేదికలో మండలంలోని 18 గ్రామపంచాయతీలోని మహిళలకు ఎస్బిఐ వారి సహకారంతో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని కోట్పల్లి మండల మహిళా సంఘం ఏపీఎం శివయ్య తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చిలుకూరు డైరెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు ఉన్నారు.

# వాసవి ఎంక్లేవ్‌లో పురాతన వాటర్ ట్యాంక్ తొలగింపు కోసం విజ్ఞప్తి

**అల్వాల్ జనవరి 28(జనం సాక్షి):** అల్వాల్ డివిజన్‌లోని వాసవి ఎంక్లేవ్‌లో ఉన్న నిరుపయోగంగా మారిన అతి పురాతన వాటర్ ట్యాంక్‌ను తొలగించి, నీటి నిల్వ సమస్యలు నివారించాలని కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ కాలని ప్రతినిధుల తో కలిసి అధికారులు స్థలాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో డీఈ ప్రశాంతి, జలమండలి అధికారి కృష్ణమాచారి, విజయ రామారావు, కాలనీ ప్రెసిడెంట్ జీ సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, పెద్ది రమేష్, బలవంత రెడ్డి, మహేందర్ రెడ్డి, సుమంత్, జ్యోతి, జయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయానికి తాత్కాలిక భవనం పరిశీలన



**బొంరాస్‌పేట, జనవరి 28 (జనంసాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుకు తాత్కాలిక భవనాన్ని మంగళవారం బొంరాస్‌పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్ గౌడ్ పరిశీలించారు. ఇప్పటికే మండల కేంద్రంలో సమీకృత మండల కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాలలో భవనాన్ని ఎంపీడీవో కార్యాలయ తాత్కాలిక భవనంగా ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెర్గు వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజా, వేణుగోపాల్, గ్రామపంచాయతీ సిబ్బంది మల్లేష్ యాదవ్ ఉన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామ భీమ్ రెడ్డి**



**తుర్కయంజాల్ జనవరి 28 (జనం సాక్షి) :** పేదల కోసం చేపడుతున్న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామ భీంరెడ్డి అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ రాగన్నగూడ అధ్యక్షుడు సామ భీంరెడ్డి ఆధ్వర్యంలో బస్తీ దవాఖానాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. సియాన్ క్యాన్సర్ క్లినిక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. పేదల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మర్రి అంజిరెడ్డి, కోశాధికారి పూజారి శంకరయ్య గౌడ్, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, ఎలిమినేటి వెంకటరెడ్డి, రేవల్లె యాదగిరి, పన్నాల మధుసూదన్‌రెడ్డి, గోదాసు భద్రయ్య, జూపల్లి వెంకటేశ్వర్‌రావు, గుత్తా మహేందర్ రెడ్డి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఎలిమినేటి వెంకటరెడ్డి, జగదీశ్వర్, రాజు గౌడ్ డాక్టర్లు ఎం.లావణ్య, కె.సుజాత, మహిళా సంఘాల నాయకులు కుంట పార్వతమ్మ, మాధవి నాయకులు, హాస్పిటల్ సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన డోర్ఫ్-కెటల్ కెమికల్స్ ఇండియా

**ఖైరతాబాద్, జనవరి 28 (జనం సాక్షి) :** ఆర్అండ్‌డీ, ఇన్నోవేషన్ ఆధారిత అంతర్జాతీయ తయారీ దిగ్గజం డోర్ఫ్-కెటల్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి(ఐపీవో) సంబంధించిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్ హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి(సెబీ) సమర్పించిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దీని ప్రకారం ఐపీవో కింద రూ.1,500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, రూ. 3,500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ప్రమో టర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన మీనన్ ఫ్యామిలీ హోల్డింగ్స్ ట్రస్ట్, ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) విధా నంలో విక్రయించనుందని చెప్పారు. మొత్తం మీద ఇష్యూ పరిమాణం రూ.5,000 కోట్లుగా ఉంటుం దన్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ.5గా ఉంటుందని తెలిపారు.

1992లో ఏర్పాటైన డోర్ఫ్-కెటల్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ భార త్‌లో స్పెషాలిటీ కెమికల్స్ అభివృద్ధి, విక్రయానికి సంబంధించి అతి పెద్ద తయారీ సంస్థల్లో ఒకటిగా కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. ప్రధానంగా హైడ్రో కార్బన్స్ కోసం స్పెషాలిటీ కెమికల్స్, ఇండస్ట్రి యల్ స్పెషాలిటీ కెమికల్స్‌ను అందిస్తోందన్నారు. 2024 అక్టోబర్ 31 నాటికి రిలయన్స్ ఇండస్ట్రీస్, పెట్రోనాస్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పీపీజీ ఇండస్ట్రీస్, క్లారియంట్, లిబర్టీ ఎనర్జీ, ఇటాలియా నా పెట్రోలి, వేదాంత మొదలైన సంస్థలు కస్టమర్లు గా ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 30 నాటికి కంపెనీకి 1,322 కస్టమర్లు ఉన్నారని తెలిపారు.

అక్టోబర్ 31 నాటికి కంపెనీకి భారత్‌లో ఎనిమిది ప్లాంట్లతో పాటు అమెరికా, బ్రెజిల్, కెనడా సహా మొత్తం నాలుగు దేశాల్లో 16 తయారీ ప్లాంట్లు ఉన్నాయన్నారు. భారత్‌లోని ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం 1,47,770 ఎంటీపీఏగా, మిగతా దేశాల్లోని ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం 1,94,770 ఎంటీపీఏగా ఉంద న్నారు. 2022-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో ఆదాయం వార్షికంగా 45.47 శాతం పెరిగి రూ.54,795 మిలియన్లకు, లాభం (పీఏటీ) 50.18 శాతం వృద్ధితో రూ.6,020 మిలియన్లకు చేరిం దన్నారు. జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.

## నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

కొడంగల్ ,జనవరి 28 (జనం సాక్షి):

కొడంగల్ పోస్ట్ ఆఫీస్ లో జరిగిన డబ్బులు అక్రమ దుర్వినియోగం పోస్ట్ ఆఫీస్ లో ప్రజలు డిపాజిట్ చేసిన డబ్బులు అకౌంట్‌లో జమ కోసం తేదీ 23.7.2014 నుంచి 24 వరకు రెండు రోజులు బ్రాంచ్ ఆఫీస్ అకౌంట్ పేమెంట్స్ రానందున డబ్బులు విషయం గురించి నవీన్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్‌మేల్ సర్వీసెస్ అయినటువంటి రాములు, బుచ్చయ్యతో కలిసి కొడంగల్‌లోని బాలాజీనగర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ను చెక్ చేయగా అందులో 74340 రూపాయలుకు సంబంధించి ఎటువంటి లావాదేవులు లేవు, ఇట్టి విషయం గురించి బిపిఎం గోపాలకృష్ణ దానికి సంబంధించిన ఎటువంటి లెక్కలు లేవని చెప్పినాడు వాటిని తన సొంత ఖర్చులకోసం దుర్వినియోగం చేసిన 74330 రూపాయలను వాటికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ సీజ్ చేసి ఎంక్వయిరీ చేసి అతనిపైన కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో నవీన్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ ఫిర్యాదు చేయగా గోపాలకృష్ణ పైన యూ/ఎస్420,406,409 అప్పటి ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి తర్వాత ఎస్సై సత్యనారాయణ రెడ్డి నేరాభియోగపత్రం కోర్టులో దాఖలు చేయగా కోర్టులో మంగళం వారం మెజిస్ట్రేట్ తుది తీర్పును ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినందుకు నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా విధించినట్లు కొడంగల్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పు వెల్లడించి నట్లు కొడంగల్ ఎస్సై జీవి సత్యనారాయణ తెలిపారు. కేసులో నేరేస్తునికి శిక్ష పడేటట్లు ఏపీపిఓ అభినయ్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ రమేష్ నేరస్తునికి శిక్షపడేటట్లు చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదములో ముగ్గురు మైనర్లు దుర్మరణం

**రాజేంద్రనగర్, జనవరి28(జనం సాక్షి)** : అతివేగం కారణంగా నియంత్రణ తప్పి మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ పై డివైడర్ పోల్ కు ఢీకొట్టడంతో ముగ్గురు మైనర్లు మృతి చెందారు. ఈ సంఘటన అత్తాపూర్ పిఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అత్తపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపిన ప్రకారం హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మహమ్మద్ అహ్మద్(14) 27న రాత్రి గం. 11లకు తన ఇంటి పక్కనే గల హజ్ఙమ్ ఖాన్ మస్జిద్ కు వెళ్ళి నమాజ్ చేసి వస్తానని తన స్నేహితులు సయ్యద్ శా మహమ్మద్ ఖాద్రి, సయ్యద్ ఇమ్రాన్ లతో కలిసి మున్వర్ ఉస్నీసా సుజుకి టిఎస్12ఇజెడ్9577 మీద వెళ్లి తిరిగి తేదీ 28న అందాజ 1.40 గంటలకు బహదూర్ పురా నుండి ఆరంఘర్ కు వస్తూ మార్గ మధ్యలో మన్మోహన్ సింగ్ ఫ్లై ఓవర్ మీద వస్తుండగా పిల్లర్ నం. 43, 44 మధ్యలో డివైడర్ మధ్యలో గల ఐరన్ పోల్ కు ఢీ కొట్టగా సయ్యద్ శా మహమ్మద్ ఖాద్రి మాజ్ బలమైన రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోగా, ఇద్దరు సయ్యద్ శా మహమ్మద్ ఖాద్రి, సయ్యద్ ఇమ్రాన్‌లను ఉస్మాని యా ఆస్పత్రికి తరలించగా కానీ అప్పటికే వారు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## తలకొండపల్లి మండలం రోడ్లకు మహర్ధశ

**రూ.6 కోట్ల 27 లక్షల 50 వేల నిధులు మంజూరు.**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన దోకూరు ప్రభాకర్ రెడ్డి**



**తలకొండపల్లి జనవరి 28(జనంసాక్షి):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో తలకొండపల్లి మండలంలోని రహదారులకు మహర్ధశ వచ్చిందని మండల పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి కేంద్రము నుండి రావిచెడు బీటీ రోడ్డు నిర్మాణానికి1 కోటి 90 లక్షలు.గట్టు ఇప్పలపల్లి నుండి జూలపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 41 లక్షలు.చింతలపల్లి నుండి మెదక్ పల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి 1కోటి 96 లక్షల 50 వేల నిధులు.బీటీ రోడ్డు పునరుద్దరణ కోసం మంజూరు అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బిటి రోడ్ల పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి



**రాజేంద్రనగర్, జనవరి28(జనం సాక్షి)** : ప్రజా ప్రతినిధుల పాలన ముగిసిన ప్రత్యేక అధికారుల పాలనతో వివిధ మున్సిపాలిటీలలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,నార్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కమిషనర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా సమన్వయంతో పనిచేయాలని, జటిలమైన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి





- **పేదల ఇంట్లో కళ్యాణ కాంతులు**
- **కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందిస్తాం**
- **అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్**

**కోట్ పల్లి, జనవరి 28 ( జనం సాక్షి):** ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం కోట్ పల్లి మండలం బుగ్గాపూర్ గ్రామంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 48 చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుబంధు, రేషన్ కార్డులను అందజేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతానికి వచ్చిన లిస్టులో పేర్లు లేనివారు చింతించవద్దని అన్నారు. మళ్లీ దరఖాస్తులు చేసుకుంటే వారిని పరిశీలించి జాబితాలో చేర్చి అందరికీ పథకాలను అందించేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతిఒక్కటి కొంత ఆలస్యమైనా పథకాలన్నిటిని దశలవారీగా అందజేస్తామని తెలిపారు. ఆడబిడ్డల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద లక్ష116 రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ పథకంతో పార్టీ అండగా ఉంటుందన్నారు. మహిళలకు ఆసరాగా ఉండేందుకు దీపం పథకం కింద మండలంలోని 18 పంచాయతీలలో మహిళలకు 2883 గ్యాస్ కనెక్షన్ల మంజూరి పత్రాలను అందించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర సెక్రెటరీ నరసింహారెడ్డి, కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శశికాంత్, మండల పార్టీ సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, మాధవ్, రామచంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ లక్ష్మి, శివానందం, శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, బందెయ్య, రామ్ రెడ్డి, రమేష్ రాథోడ్, నరసింహారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు





**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 28 (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని కుంట్లూరు గ్రామంలో అనుమతుల్లేని అక్రమ నిర్మాణా లపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వాలు నిరుపేద రైతులను గుర్తించి 16 మందికి 24 ఎకరాల భూమిని కేటాయించగా, ఆ భూమిని తరువాత పిఓటి కింద ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. అయితే, ఈ భూమిపై కొంతమంది అక్రమార్కులు, దళారులు కలిసి విక్రయాలు జరిపినట్లు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కుంట్లూరు లోని సర్వే నెంబర్లు 101, 102, 106 పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అనుమతుల్లేకుండా కొందరు నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అంతేగాక, ఈ భూములను విక్రయించడమే కాకుండా, కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు కూడా చేసినట్లు తమ దృష్టికి వచ్చినట్లు వివరించారు. అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలను కూల్చి వేయడంతోపాటు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే పనులను సహించబోమని తహసీల్దార్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ భూములలో జరుగుతున్న విక్రయాలు, నిర్మాణాలను గుర్తించి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఆయన సూచిస్తూ, దళారు ల మాటలు నమ్మి మోసపోకూడ దని, ప్రభుత్వ భూములపై అనుమతుల్లేకుండా ఎటువంటి కార్యకలాపాలు జరపకూడదని విజ్ఞప్తి చేశారు.

## అఖిల భారత యాదవ మహాసభ దుద్యాల మండల కమిటీ ఎన్నిక

**నూతన అధ్యక్షులుగా నర్సింలు యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక**



**బొంరాస్ పేట, జనవరి 28 (జనం సాక్షి):** అఖిలభారత యాదవ మహాసభ సంఘం దుద్యాల మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన యాదవ సంఘం మండల అధ్యక్షులుగా కే.నర్సింలు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య యాదవ్, కోశాధికారిగా హనుమంతు యాదవ్, ఉపాధ్యక్షులుగా నర్సింలు యాదవ్, ప్రభాకర్ యాదవ్, వెంకటేష్ యాదవ్ ,అనంతయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులుగా అంజిలయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం యాదయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యా ,రాజకీయపరంగా అన్ని రంగాల్లో యాదవులు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ ,పకీరప్ప ,మన్నే బసవరాజు యాదవ్, యాదగిరి పటేల్, వెంకటేష్ యాదవ్, అల్లాపురం నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతి

**రాజేంద్రనగర్,జనవరి28(జనంసాక్షి)**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పుర వినాయక్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కమిషనర్ శరత్ చంద్రకుకాలనీ అధ్యక్షుడు మురళీకృష్ణ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి సి.బాలు, కృష్ణా, శ్రావణ్ సందీప్, రామాంజనేయులు ఉన్నారు.

# ఈ చైన్‌మెన్ రూటే సపరేటు

## ముడుపులు అందిస్తే చాలు ఏ అనుమతికైనా ఎదురేలేదు

- 5 నెలలకే ముదిరి పాకాన పడిన వైనం
- చైన్ మెన్ నుండి సిటీ ప్లానర్ వరకు... అన్నీ తానై చక్రం తిప్పుతున్న వైనం
- ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం భే ఖాతరు...
- బిల్డర్‌లతో అంటకాగుతూ కోట్లు వెనకేసుకుంటున్నాడు : ప్రజా సంఘాల ఆరోపణ







**శేరిలింగంపల్లి, జనవరి 28 (జనంసాక్షి) :** ఆయన ఒక చైన్ మెన్. జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగంలో ఓ క్రింది స్థాయి సాదాసీదా ఉద్యోగి. అయితేనేం శేరిలింగంపల్లిలో ప్రస్తుతం ఈయన హవా మామూలుగా ఉండదు. 'కలిసి వచ్చే కాలం ఉంటే నడిసొచ్చే కొడుకు పుడతాడు' అన్న సామెతకు అక్షరాల అతికినట్టు శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత సదరు చైన్ మెన్ పాలిట వరంగా మారి అడ్డు అదుపూ లేకుండా... అడిగేవాడే లేదన్నట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ అనుమతుల రూపంలో కోట్లాది రూపాయలను వెనుకేసుకుంటూ చైన్ మెన్ అంటే వన్ మ్యాన్ షో అన్నట్టుగా కొత్త అర్థాన్ని మార్చి టౌన్ ప్లానింగ్ విభాగంలో నూతన అధ్యాయాన్ని లిఖిస్తూ చరిత్రను తిరగరాస్తున్న వైనం శేరిలింగంపల్లిలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

### అడిగిన ముడుపులు మీరిస్తే... కోరిన దస్త్రం నేనిస్తా...!

దాదాపు 5 నెలల క్రితం పటాన్చెరువు నుండి శేరిలింగంపల్లి మున్సిపల్ సర్కిల్‌కి బదిలీపై వచ్చిన చైన్ మెన్ వచ్చి రావడంతోనే శేరిలింగంపల్లి నీళ్లను వంట పట్టించుకోని దాదాపు నెల రోజులపాటు సర్కిల్ మొత్తాన్ని అక్షరం పళ్ళు పోకుండా చదివేసి స్థానిక టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ను మచ్చిక చేసుకొని ఆయన మంచితనాన్ని ఆసరాగా తీసుకుంటూ అన్ని తానై శేరిలింగంపల్లి డివిజన్ ప్రాంతాన్ని, భారతి నగర్ డివిజన్ పరిధిలోని మరికొంత భాగాన్ని తన గుప్పిట్లో బంధించిన సదరు చైన్ మెన్ ఏకంగా బిల్డర్లతోనే దుకాణం ఓపెన్ చేసి వ్యవహారాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రత్యేకించి శేరిలింగంపల్లి డివిజన్ పరిధి శ్రీరాంనగర్, ఓల్డ్ ఎంఐజి, డిఎల్ఎఫ్, జేవీకాలనీ, డోయన్స్ కాలనీ, తారానగర్, ఆదర్శ్ నగర్, సుదర్శన్ నగర్ తదితర ప్రాంతాలలో ఏ బిల్డర్ కు ఎలాంటి అనుమతి కావాలన్నా సదరు చైన్ మెన్ ను ప్రసన్నం చేసుకుంటే చాలు కావాల్సిన ధ్రువపత్రాలు, ఎలాంటి అనుమతులకైనా సంబంధించిన అనుమతి పత్రాలు అనుకున్న సమయాని కంటే ముందే పువ్వుల్లో పెట్టి మరి అందిస్తున్నట్లు కొందరు బిల్డర్లు చెప్పుకుంటున్నారు. భూమి సక్రమమా, అక్రమమా... నిబంధనలకు లోబడి ప్రభుత్వ అనుమతులు లభిస్తాయి లేదా అన్నది పక్కనపెట్టి ఎంత ఇబ్బందికర పరిస్థితి ఉంటే అంత 'బరువు'ను సదరు చైన్ మెన్ చేతిలో పెడితే చాలు రోజుల వ్యవధిలోనే టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల నుండి కావలసినన్ని ధ్రువపత్రాలు, అనుమతితో కూడిన నక్ష పత్రాలు సైతం శేరిలింగంపల్లి డివిజన్ పరిధి బిల్డర్ల చేతులకి చేరిపోతాయి అనేది కాదనలేని నిజమని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### చైన్‌మెన్ ఆగడాలను అడ్డుకునే నాధుడే లేడా!?

గడచిన ఐదు నెలల కాలంలోనే శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలు, భారతి నగర్ డివిజన్ పరిధిలోని మరికొన్ని ప్రాంతాలలో పదుల సంఖ్యలో అక్రమ భారీ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తుంటే పట్టించుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయకపోవడం, రాత్రికి రాత్రి పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని, జిహెచ్ఎంసి అధికారులు కావాలనే చైన్ మెన్ ను తెర ముందు పెట్టి కథను నడిపిస్తూ వందల కోట్ల రూపాయలను దండుకుంటున్నారనే ఆరోపణలు అనేక అంశాలకు బలం చేకూరుస్తున్నాయి. ప్రస్తుతం శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న చైన్ మెన్ విధుల్లో చేరిన తరువాతనే అడ్డు అదుపు లేకుండా శేరిలింగంపల్లి డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పురుడు పోసుకుంటూ అక్రమాల ఆనవాయితీకి మరింత ఆజ్యం పోస్తున్నట్టు సామాజికవేత్తలు స్పష్టం చేస్తున్నారు. తక్షణమే చైన్ మెన్ ను విధుల నుండి తప్పించి ఉన్నతాధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపితే కోట్ల అక్రమాలు బయటకు వస్తాయని, శేరిలింగంపల్లి డివిజన్ బాగోతం బయట పడుతుందని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### అధికారుల ఆదేశాలు బేఖాతరు... అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో చైన్ మెన్ ఉద్యోగం అనేది చాలా సాధారణ స్థాయి ఉద్యోగం. చైన్ మెన్ స్థాయిలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల ఆదేశాలను పాటిస్తూ ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉద్భవిస్తే వాటికి సంబంధించిన సమాచారాన్ని సదరు అధికారులకు తెలియజేసేంతవరకు మాత్రమే చైన్ మెన్ విధివిధానాలు పనిచేస్తాయి. కానీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అది జిహెచ్ ఎంసి కార్యాలయం అయినా, మండల రెవెన్యూ కార్యాలయం అయినా... చైన్ మెన్, క్రింది స్థాయి సిబ్బంది మాటలే శాసనాలుగా అమలవుతుండడం సర్వసాధారణం. ఆయా విభాగాల ఉన్నతాధికారులు సైతం పద్ధతిగా, తెలివిగా క్రింది స్థాయి సిబ్బందిని ఉపయోగించుకొని చేతికి మట్టంటకుండా అక్రమాలను పెంచి పోషిస్తూ వందల కోట్ల రూపాయలను చేతులు మార్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను నిలువు దోపిడీ చేసిన ఘటనలు ఇక్కడ కోకొల్లలు. అందుకే అక్రమ సంపాదన రుచుమరుగుతున్న చైన్ మెన్ లాంటి సిబ్బంది చీఫ్ సిటీ ప్లానర్, సర్కిల్ స్థాయి అసిస్టెంట్ సిటీ ప్లానర్ లాంటి అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ శేరిలింగంపల్లి లోని బిల్డర్లతో అంట కాగుతూ కోట్లాది రూపాయలను వెనకేసుకుని అక్రమం అంటే ఇది అనే స్థాయిలో సమాజానికి కొత్త పందాను అలవాటు చేస్తూ పరోక్షంగా సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్న ఉదంతాలను ఎన్నో సందర్భాలలో విపక్షాలు, ప్రజా సంఘాలు, సామాజికవేత్తలు మీడియా ద్వారా బహిర్గతం చేసినా... ఎందుకో మరి ఆశించిన మేర ఫలితాలు కనిపించకపోవడం, జిహెచ్ఎంసిలో కనీసం చైన్‌మెన్ స్థాయి సిబ్బందిని కూడా కదిలించలేని స్థితిలో పాలకవర్గం కనిపిస్తుండడం శేరిలింగంపల్లిలో పేరుకుపోయిన అవినీతి సామ్రాజ్యానికి నిలువెత్తు నిదర్శనం అని, ఉన్నతాధికారుల బాధ్యతారాహిత్యానికి, ఉదాసీన వైఖరికి స్పష్టమైన సంకేతాలని విపక్షాలు ఘోషిస్తున్నాయి.

---


## అయేస్టార్ కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న దరువు అంజన్న




**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనం సాక్షి) :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రజా గాయకుడు ,కవి, సంఘ సేవకుడు దరువు అంజన్న అన్నారు. మంగళవారం అయేస్టార్ కిడ్స్ ప్లే స్కూల్ ఆరో వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దరువు అంజన్నను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లల చదువు, క్రమశిక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, మురళి చారి, నాగరాజు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్



**చౌడాపూర్, జనవరి28( జనం సాక్షి):** పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని చిన్న మేఘ్య నాయక్ తండాలో లబ్ధిదారురాలు లాలమ్మకు రూ. 58 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని వారి ఇంటికి వెళ్లి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది అని కష్టాలలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్,చాకల్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,యువనాయకులు విజయ్,పాండు,శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కొక్కరిది ఒక్కో కష్టం

**ఉప్పల్ జనవరి 27(జనం సాక్షి):** ఒక్కొక్కరిది ఒక్కో కష్టం. నాయకుడిగా వారికి అండగా ఉండటం కన్నా చేసే పెద్ద సహాయం ఏముంటుంది. ఉప్పల్ నియోజకవర్గ నలుమూలల నుండి ప్రతి రోజు వచ్చే వందలాది మంది కష్టం పంచుకునే మహా యజ్ఞం నిరంతరాయంగా ప్రజా పాలనలో కొనసాగుతోంది. అని సీఎం రేవంతన్న నాయకత్వంలో ప్రజా పాలనలో ప్రజల ఇబ్బందులు తొలుగుతున్నాయని ఉప్పల్ నియజిక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అభిప్రాయడ్డారు.

# కల్వకుర్తి నియోజకవర్గం-అభివృద్ధే నా లక్ష్యం

**కడ్తాల్ (ఆమనగల్) జనవరి28 (జనంసాక్షి) :** కల్వకుర్తి నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే,ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,నా పని విధానమే వారికి సమాధానం చెప్తుందని పేర్కొన్నారు. మంగళ వారం ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న కల్వకుర్తిని గత పాలకుల నిర్లక్ష్యం వలన ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చేయడానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ,గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేపడుతుంటే అమాయక రైతులను తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధికి అడ్డుపడడం తగదన్నారు.ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయా ల్లోకి వచ్చానని,తనకు ఎవరిపై ద్వేషం లేదని కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి తన అభిమతం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఆమనగల్ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి బిజెపి నాయకులు తల్లోజు ఆచారి తమతో కలిసి రావాలని అభివృద్ధి విషయంలో తాను ఎవరితోనైనా కలిసి పని చేస్తానని, ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీ యాలు చేద్దామని అన్నారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఈ నాలుగు పథకాలు నిరంతర ప్రక్రియని,అర్హులైన ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు.ఇప్పటికే ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని నాలుగు పథకాలను 100 శాతం అమలు పరచామని తెలిపారు.మార్చి 31 లోపు రైతు భరోసాను ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు పంట పెట్టుబడి సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.

**బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు..**

కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్, మాడ్గుల మండలాలలోని గ్రామీణ అనుసంధానం బీటి రోడ్ల మరమ్మత్తులకు 15 కోట్ల 59 లక్షల 40 వేల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు పేర్కొన్నారు.కల్వకుర్తి నియోజక వర్గ చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా బీటీ రోడ్ల అభివృద్ధి, ఆధునీకరణకు నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.తలకొండపల్లి నుండి రావిచెడు బీటీ రోడ్డు నిర్మాణానికి 1కోటి 90 లక్షలు.గట్టు ఇప్పలపల్లి నుండి జూలపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 41లక్షలు.చింతలపల్లి నుండి మెదక్ పల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 96 లక్షల 50 వేలు.కడ్తాల్ మండ లంలోని చరికొండ నుండి పల్లె చేలుక తాండ బీటీ రోడ్డు నిర్మాణానికి 1కోటి 18 లక్షల 80 వేలు.బాలాజీ నగర్ నుండి రేకులకుంట తండా బీటీ రోడ్డు నిర్మాణానికి 93 లక్షల 10వేలు ఆమనగల్ మండలంలోని మంగలికుంట తండా నుండి పోలేపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి 100 లక్షలు.మాడ్గుల మండలంలోని ఇర్విన్ నుండి కుర్మేడు బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల40లక్షలు.అందుగుల నుండి పల్లె తాండ బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్లు.ఆర్ అండ్ బి రోడ్డు నుండి అందుగుల బీటి రోడ్డు నిర్మాణానికి 1కోటి 80 లక్షలు.ఈ మొత్తం రోడ్ల నిర్మాణాని కి 15కోట్ల 59 లక్షల 40 వేల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జగన్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిచ్యనాయక్, సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, హన్మనాయక్, మానయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు,ఏఎంసీ డైరెక్టర్లు శ్రీశైలం,రవీందర్ యాదవ్, నరేష్ నాయక్, ఆమనగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, బాబా, దాసరి యాదయ్య, డేవిడ్, కాకి కృష్ణ, రేణు రెడ్డి, రాజేందర్ నాయక్, బొల్లా యాదగిరి, తుమ్మ నరసింహ, చెన్న కేశవులు, జూలపల్లి శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ఆశ్రమానికి అద్దె బోర్డు తొలగింపు

విచారిస్తున్నారు. సాఫీగా సాగుతున్న శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ వ్యవహారంలో ఆస్తుల అవకతవకలపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఆశ్రమంలోకి గతంలో "ఏకై వచ్చి మేకై" మారిన నిర్వాహకుల వ్యవహారంపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆశ్రమానికి సంబంధించిన ఆస్తుల వ్యవహారాన్ని తన సొంతంగా కుటుంబ సభ్యుల పేరిట మారుస్తున్న తథంగం వెనుక ఏం జరుగుతుంది అనే అనుమానాలు మొదలయ్యాయి వీటిపైనే జనంసాక్షి ఫోకస్ చేసింది. ఆశ్రమ నిర్వాహకులు కొందరు ఆశ్రమానికి ఉన్న ఆర్థిక లావాదేవీలు ఆస్తుల విషయంలో వారు వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది చించోడు గ్రామ ఇలాకాలో ఐదు ఎకరాల భూమి విషయంలో కూడా ఆశ్రమానికి సంబంధించి ఆస్తి కొందరి పేరిట మారినట్టు సమాచారం త్వరలోనే జనం సాక్షిలో పాఠకులకు అందజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయం అలా ఉంచితే తిరుమల కాలనీలో ఉన్న మలయాళ స్వామి ఆశ్రమానికి చెందిన మరో ఆస్తిని కూడా విక్రయించడం ఇప్పుడు తెరమీదకు వస్తుంది. నందిగామలో ఉన్న మరో ఆస్తి తాలూకు వివరాలు కూడా త్వరలోనే వెలుగు చూసే అవకాశం ఉంది. ప్రస్తుత విషయానికి వస్తే శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ వ్యవహారంలో మొదటి అంకం అద్దెకు ఆధ్యాత్మిక కేంద్రం అన్న వార్తలపై భక్త సమాజ వ్యాప్తంగా ఒత్తిడి మొదలైంది. దీంతో ఆశ్రమాన్ని అద్దెకు ఇవ్వలేదన్న సంకేతాలు కనిపించేలా టులెట్ బోర్డును తొలగించేశారు. ప్రస్తుతం ఇందులో వలస కార్మికులకు కొందరికి అద్దెకు ఇచ్చారు. గతంలో ఉన్న మలయాళ స్వామి వేద పాఠశాల, వృద్ధాశ్రమం రాను రాను కనుమరుగు కాబోతుంది. ఆశ్రమంలో సరైన నిర్వహణ లేక గతించిపోయిన భూత భవిష్యత్తు కాలాన్ని భక్త సమాజం తలుచుకుంటేనే గుండెలు అదురుతున్నాయి. ఎంతో ఉన్నత లక్ష్యంతో కీర్తిశేషులు పలబట్ల వజ్ర లింగం చేసిన సేవా నిరతికి అందే బహుమానం ఇదేనా అని భవిష్యత్తు తరాలు ప్రశ్నిస్తున్నాయి. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడే బాధ్యత నగర పౌరులు అదేవిధంగా భక్త సమాజంపై ఎంతైనా ఉంది. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ లీలలపై మరిన్ని సంచలన కథనాలతో మీ ముందుకు వస్తాం..!

## ఆరోరా కళాశాల లో పొగాకు నియంత్రన అవగాహన ర్యాలీ




**మేడిపల్లి :** పొగాకు కారణంగా ఈ దేశంలోని అనేకమంది ప్రజలు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందుతున్నారని అందుకే ప్రజల్లో పొగాకు వాడకం నిషేధంపై చైతన్యం చెయ్యాలని అరోరా కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల అన్నారు. మంగళ వారం పిర్జాదిగూడ ఆరోరా కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) తరపున 250 మంది విద్యార్థులతో ఉపాధ్యాయుల అధ్వర్యంలో పొగాకు నియంత్రణ అవగాహన ర్యాలీని నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థులు కాలేజీ నుండి మొదలైన ర్యాలీ ఉప్పల్ డిపో వరకు జరిగింది. పొగాకు నియంత్రణకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ర్యాలి నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రయోజనాలు గురించి మాట్లాడుతూ పొగాకు వాడకం వలన కాన్సర్ బారిన పడే ప్రమాదం వుంది అని, పొగాకు లేని సమాజం ఏర్పాటు కావాలంటే యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పొగాకు వాడటం వల్ల మానసిక సమస్యలు కూడా ఉత్పన్నం అవుతాయని తెలిపారు అంతేకాకుండా సమాజంలోని వ్యక్తులకు కూడా పొగాకు వాడడం వల్ల వచ్చే అనర్దాలను గురించి అవగాహన కల్పించాలి అని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.

# సమాజం మార్పులో పత్రికలు ముందుండాలి

### అఖిల భారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం

### జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జగన్నాథం



**ఎల్బీనగర్ జనవరి 28( జనం సాక్షి) :** సమాజంలో పట్టిపీడిస్తున్న వివిధ రకాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమాజ మార్పు కోసము పత్రికలు ముందు ఉండాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు. సోమవారం నాడు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కౌలే జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరై జనం సాక్షి -2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను సంఘ ప్రతినిధులతో కలిసి జగన్నాథం ఆవిష్కరించారు. సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వ్రాసి సమస్యలను పరిష్కరించే దిశగా జనం కోసం జనం సాక్షి పత్రిక పనిచేస్తుందని అన్నారు..ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఉపయోగించుకునే విధంగా మీడియా రంగము అవగాహన కల్పించాలని అలాగే ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని కోరారు. పత్రికలు పత్రిక ప్రతినిధులు నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలను సామాజిక రంగాలతో పాటు వివిధ అంశాలలో చైతన్యపరిచేందుకు మరింత తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పత్రికల్లో వచ్చే కథనాలు ఆధారంగా అనేకసమస్యలు పరిష్కారమైన దాకాలలో ఉన్నాయని అన్నారు.జనం సాక్షి పత్రిక ప్రజలకు ఎంతో చేరువైందని పత్రికా రంగంలో నూతన తన వరవడి శ్రీకారం చూపెట్టి పత్రికలలో వస్తున్న కథనాలను అందరిని చదివించేలా కృషి చేస్తున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని కౌలే జగన్నాథం ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజలింగాచారి కోశాధికారి అవాంఛమురళి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్ చారి, సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి,ప్రచార కార్యదర్శి సురేష్ చా,రి అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, మహిళ రాష్ట్ర కార్యదర్శి జయ శ్రీ, యూత్ అధ్యక్షులు కౌలే అభిషేక్ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజశ్రీ, సీనియర్ నాయకులు కౌలే లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

**బొంరాస్ పేట, (జనం సాక్షి):** యాలాల మండలం దేవనూరు నుండి బొంరాస్ పేట మండలం వడిచర్ల గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళ వారం పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ తెలిపారు. అనంతరం స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# బండి నీ తొండి మాటలు మానుకో

- ఉక్కు మహిళగా పేరు గాంచిన ఇందిరాగాంధీపై ద్వేషం ఎందుకు
- గద్దర్ సబ్బండా వర్గాల గొంతుక
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోన్నం తరుణ్ గౌడ్



బోడుప్పల్-జనంసాక్షి

ఈ దేశంలోని పేదరికాన్ని నిర్మూలన చేయాడం కోసం "గరీబి హాటవో" అనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఉక్కు మహిళగా పేరు గాంచిన మాజీ ప్రధానిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వేషపూరిత మాటలు సరికాదని మేడ్చల్ నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పోన్నం తరుణ్ గౌడ్ మండిపడ్డారు.ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాడు ఉప్పల్ డిపో వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం తరుణ్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధానిగా సేవలందించిన ఇందిరాగాంధీ సామాన్యులకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో బ్యాంకులకు జాతీయీకరణ చేశారని భూములు లేని నిమ్న వర్గాలకు వ్యవసాయం కోసం భూముల పంచడం జరిగిందని ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన ఉక్కు మహిళల పట్ల బాధ్యత యుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ హేళన చేసే మాటలు మాట్లాడడం సరి కాదని ఇప్పటికైన బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పద్మ అవార్డులు నీ భాజపా కార్యాలయం ఇచ్చే అవార్డులు కావాని అవి భారత ప్రభుత్వం అత్యున్నత సేవ కార్యక్రమాలు చేసిన వ్యక్తుల ప్రతిభ ఆదరంగా ఇచ్చేవని గుర్తుంచు కోవాలని ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్ గురించి అవాకులు చెవాకులు పెలితే తెలంగాణ సమాజం చూస్తూ ఉరుకోదని అన్నారు.తెలంగాణ సమాజం చాలా చైతన్యవంతమైన సమాజమని ఎవరికి ఎప్పుడూ ఎది ఇవ్వాలో అదే ఇస్తారని గుర్తు ఉంచుకోవాలని అన్నారు.గద్దర్ లేకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఊహించ జాలమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బండి సంజయ్ తొండి మాటలు బంద్ చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శులు చంద్రిక,సాయికిరణ్ రెడ్డి,సురేష్,మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మక్ అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, అరవింద్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, అంజన్ గౌడ్, మండల అధ్యక్షులు అజయ్ రెడ్డి చిలుముల,వినోద్,మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ బద్దుల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చాకల్‌పల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



**చౌదాపూర్,జనవరి28( జనం సాక్షి):** చౌదాపూర్ మండల పరిధిలోని చాకల్‌పల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనయ్య, ఉపాధ్యక్షుడిగా పెంటయ్య,ప్రధాన కార్యదర్శిగా బిచ్చయ్య ను గ్రామ కమిటీ సభ్యుల మరియు చౌదాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మాసయ్య,చెన్నయ్య, ఆశాయ్య, భీమయ్య, పెంటయ్య, నర్సింలు, మహేష్, వినోద్, మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి చెన్నయ్య, జోగు శ్రీనయ్య,నర్సింలు, మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కుమార్,చౌదాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్,గ్రామ అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ప్రభు, ఉపాధ్యక్షులు భరత్, కమిటీ సభ్యులు ప్రభాకర్, జంగయ్య, మహేష్, తిరుపతయ్య, లింగం, పండుగ నరసింహులు, మొగులయ్య,కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనం సాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల పాలిట వరంగా మారిందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి అన్నారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యం తో చికిత్స పొందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చికిత్స పొందిన అర్హులకు చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన పేద ప్రజలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పేరికే శివ, తైలం శ్రీనివాస్, కొలను జీవన్ రెడ్డి, షామీర్పేట్ ప్రకాష్ రావు, ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్, ఆదిరెడ్డి, లక్ష్మీరెడ్డి, మాధవి రాణి, నీలా గుప్తా, చిన్నమ్మ, జానకి, ధనలక్ష్మి, కోమల, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామ దేవతల మహోత్సవం

- తెలంగాణ సంప్రదాయ సంస్కృతి అనుసరిస్తూ బోనం, పోతురాజుల విన్యాసంతో.. అమ్మవారికి నైవేద్యం..



**కోట్ పల్లి, జనవరి28( జనం సాక్షి):** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామ దేవతల మహోత్సవాన్ని భక్తులు, గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. చివారి రోజు మంగళవారం నాడు గ్రామంలోని రక్త మైసమ్మకు తెలంగాణ సంప్రదాయ సంస్కృతులు ఆచారాలను అనుసరిస్తూ.. గ్రామంలోని మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.. భక్తులకు, గ్రామ ప్రజలకు కనువిప్పు కలిగేలా ఉగ్గడోలు, డప్పు సొన్నాయిలు లతో పోతురాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు.. ఈ సందర్భంగా భక్తులు మహేశ్వర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, బేగారి బిచ్చయ్య, తదితరులు మాట్లాడుతూ.. గ్రామాన్ని సుభిక్షంగా, పాడిపసిడి పంటలతో ఎల్లకాలం చల్లగా చూడాలని, ఏటా పూర్వీకులనుంచి వస్తున్నా ఆచారాన్ని పాటిస్తూ గ్రామ దేవతలను వేడుకోవడం జరిగిందని తెలిపారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల సహకారంతో విజవంతంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు ప్రజలు మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీషులు అందుకొన్నం అని తెలిపారు..

## ఘనంగా శివాలయంలో మాస శివరాత్రి పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి ) :** శివాలయంలో ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహ కారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.



## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉప్పల్ జనవరి 28 (జనం సాక్షి):** నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ లో 1.98 కోట్లతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మేయర్ గద్వాల విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కరోనా సమయంలో ఇదే చిలుక నగర్ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడ కనీస అవసరాలు లేకుండ ఈ ప్రాంతం ఉండేది ఇక్కడ ప్రాంత ప్రజలు స్మశాన వాటిక కోసం రిప్రెసెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది అని అన్నారు.. ఇక్కడ ఉన్నా నాయకులు పార్టీలకు అతీతంగా ఉండి ఆఫీస్‌కి పదేపదే వచ్చి ఈ స్మశాన వాటిక పూర్తి కావడానికి కృషి చేశారు అని ఆమె అన్నారు..

## ఘనంగా ప్రేమ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**కేశంపేట, జనవరి 28 (జనం సాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తన జన్మదిన వేడుకలను మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు తదితరులు ప్రేమ్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అయన పేరుపై మాజీ ఎంపీపీ ఆడియో సాంగ్ ని విడుదల చేశారు. ప్రేమ్ కుమార్ గౌడ్ గ్రామ ప్రజలకు పార్టీకి అందించే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు తలసాని వెంకటరెడ్డి, అంజిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జమాల్ ఖాన్, బాలకృష్ణ యాదవ్, రామకృష్ణ, ఉదయ్ కుమార్ గౌడ్, షకీల్ పాల్గొన్నారు.

## చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టండి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని 132 వ డివిజన్ లో గల అల్లం చెరువును నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అల్లం చెరువును 40 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించడం జరిగిందని తెలిపారు. స్థానిక కాలనీ వాసులకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి అల్లం చెరువును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, నాయకులు పులి మహేష్, అనిల్, కృష్ణ ముదిరాజ్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

**మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి.**



**మోమిన్ పేట జనవరి 28( జనం సాక్షి)** గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు కేటాయించి మారుమూల గ్రామాలను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మోమిన్ పేట మండల కేంద్రంలోని చంద్రశేఖర్ నగర్ కాలువ నీలో 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుతెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో మోమిన్ పేట్ గ్రామంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీలో 40 లక్షల ఎంన్ ఆర్ జీ యస్ నిధులతో సీసీ రోడ్ పనులు ప్రారంభించిన ఎఎంసీ చైర్మన్ ఎల్లన్నోళ్ల మహేందర్ రెడ్డి సుభాష్ గౌడ్, ఏరాజ్ పాషా, షఫీ, ప్రభాకర్, అరుణ్, షానవాజ్, బాల్వాత్, బందయ్య కృష్ణ శ్యామ్,నరేష్, చందు, అమీర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# క్రికెట్‌పై అవగాహన కార్యక్రమం, క్రీడా నైపుణ్యాలు



**హయత్ నగర్, జనవరి 28 (జనం సాక్షి) :** హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం యుఎస్ఏ / అమెరికా నుండి అంతర్జాతీయ క్రికెట్ ఆటగాడు ఫజల్ ఆలం క్రికెట్‌లో అధునాతన ఆట నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతర్జాతీయ క్రికెట్‌లో తన అపారమైన అనుభవాన్ని ఆయన పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫజల్ అలం మాట్లాడుతూ మంచి ఆటగాడిగా ఎలా మారాలి, మంచి జీవనశైలిని ఎలా నిర్వహించాలి, క్రీడలలో శారీరకంగా, మానసికంగా ఎలా దృఢంగా ఉండాలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మైదానంలో యూ నైపుణ్యాలను ప్రదర్శించి, విద్యార్థులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 23, 2025 వరకు శ్రీలంకలో జరగనున్న ప్రపంచ కప్‌లో వారు పాల్గొంటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు క్రికెట్‌పై అవగాహన కార్యక్రమం పై క్రీడా నైపుణ్యాలను విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత అతిథికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక



కేశంపేట్, జనవరి 28 (జనం సాక్షి) : మండల కేంద్రంలో మాల మహానాడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కొనాయ పల్లి గ్రామానికి చెందిన బర్కం మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా బట్టు గాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్యాగరి మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ మాల, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు శ్రీను, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు శేఖర్, రామచందర్ , రాజు, కుమార్, శ్రీశైలం, హరికృష్ణ, శ్రీకాంత్, వెంకటయ్య పాల్గొన్నారు.

నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ పర్యటనను విజయవంతం చేయండి

### ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు

## సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, జనవరి 28 (జనంసాక్షి)**



నేడు హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్‌లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్‌ఇన్‌వన్ గైడ్స్‌ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

### మూడుచింతలపల్లిలో ఘనంగా కామిడి వీరారెడ్డి వర్ధంతి వేడుకలు

**శామీర్ పేట్ ( జనం సాక్షి) :**



మూడుచింతలపల్లి మండల కేంద్రంలో కీర్తిశేషులు కామిడీ వీరారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మూడుచింతలపల్లి గ్రామంలో కీశే కామీడీ వీరారెడ్డి సోదరుడు కామీడీ మధుసూదన్ రెడ్డి వారి కుటుంబం ఆధ్వర్యంలో వీరారెడ్డి విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలోఎస్ ఎల్ ఎం ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.అతిధులు వీరారెడ్డి చేసిన సేవలపై పుస్తకం విడుదల చేశారు.ఈ కార్య క్రమానికి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, జాం రవి,వెంకట్రాం రెడ్డి, మురళి గౌడ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**అడ్డా కూలీలకు ప్రభుత్వం ఐదు రూపాయల భోజనం అందించాలి.**

శంషాబాద్, జనవరి 28 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోలేబర్ అడ్డ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి, రాజు, నరేష్‌లు మంగళవారం కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లేబర్ అడ్డ వద్ద కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని నెలలుగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర విడటాం లేదని ఎద్దేవా చేశారు. అడ్డా కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. శంషాబాద్ అడ్డపైన రోజువారి కూలీలు వందలాది మంది పని లేక పస్తులు ఉంటున్నారు. ప్రభుత్వ తరఫున ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ధర్నాలను రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించినారు.



## ఘనంగా అభిషేక్‌ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

తాండూరు జనవరి 28(జనంసాక్షి) : చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో రాణించడం ఆయన కృషి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పేర్కొన్నారు. మంగళవారంఅభిషేక్ స్వామిని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుల సమక్షంలో శాలువా పూలదండతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం చూపి ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో రాణించాలన్నారు ప్రతి ఒక్క యువత తాండూర్ బిడ్డ అభిషేక్ స్వామిని ఆదర్శంగా తీసుకోవాలని మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తూ అభిషేక్ ని ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహం అందించారు. రాబోయే రోజుల్లో మరెన్నో అవార్డులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ సంజీవ్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూడూరు వీరు, నాగరాజ్, యువ నాయకులు రజక నరసింహ, ఇంతియాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చెయ్యడంలో ప్రభుత్వం విఫలం

**రాష్ట్ర బికెఎంయు అధ్యక్షులు కలకొండ కాంతయ్య**



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా సమితి అధ్యక్షులు తప్పేట్ల రాములు గౌడ్ ఆధ్వర్యంలో కేశవరం గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర బీకేఎంయు అధ్యక్షులు కల కొండ కాంతయ్య హాజరై మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయ్యాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయ్య డంలో కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము సంవత్సరం దాటిన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆయన అన్నారు. పేదవారికి పథకాలు అందజేయ్యాలని లబ్ధిదారు ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రభుత్వ అధికారులు చూడాలని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవ సాయ కూలీలకు ఇచ్చే రూ.12 వేల ఉపాధి హామీ పనులు ఉండాలని ప్రభుత్వం అంటుందని 20 రోజుల పని దినాలను ఎత్తి వేయ్యాలని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఎలాంటి శరత్ లేకుండా గ్రామ సభలో లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయ్యాలని వారు పేర్కొన్నారు. ఈ సమా వేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తప్పేట్ల రాములు గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎంపిటిసి తోటపల్లి శంకర్, జిల్లా బికెఎంయు ఉపాధ్యక్షురాలు కాసోజి మహాలక్ష్మి, బండ్ల నరేంద్ర చారి. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్య దర్శి వి స్వరూప నాయక్,బి కే యు జిల్లా నాయకులు షేక్ అజిత్,కే జయమ్మ, జి నర్సమ్మ. కే నర్సమ్మ, బొందయ్య. నీలిమ. కేశవరం సిపిఐ కార్యదర్శి బొమ్మలపల్లి వెంకటేష్, శ్రీశైలం, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

- కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి
- వినతి పత్రాలు అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్

**కూకట్ పల్లి జనవరి 28(జనంసాక్షి):**

జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు రాజకీయ పార్టీల నేతలకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొంద రు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతు లకు గురి చేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు ఎమ్మెల్యే గాంధీ సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మంచి పరిణామం: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణామమని కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చ కుండా ఉండేందుకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని



చెప్పారు.

అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు. ఇప్పటి నుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూజిసి గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్**

**అబ్దుల్లాపూర్మెట్'జనవరి 28 (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో, రావి నారాయణరెడ్డి కాలనీలో ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి చింత వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వంశీ వర్ధన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన యూ.జి.సి. గైడ్‌లైన్స్ సర్కులర్ విద్యా వ్యవస్థ స్వభావానికి వ్యతిరేకంగా ఉందని, ఇది వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యావేత్తలు వైస్ చాన్స్‌లర్స్‌గా నియమించబడాలంటే కేంద్రం ప్రవేశపెట్టిన గైడ్‌లైన్స్‌ను రద్దు చేయడం తప్పనిసరని అన్నారు. ఇదే జరిగితే, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో వట్టి కార్తీక్ రెడ్డి, కాటి శ్రావణి, సంకి పార్వతి, అరవింద్, చందు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.